NATIONAL ARCHIVES OF INDIA
SP
2774
Te

राष्ट्रीय अभिलेखागार पुस्तकालय
NATIONAL ARCHIVES LIBRARY
भारत सरकार
Government of India
नई दिल्ली
New Delhi

1593/10/71

आह्वानांक Call No.
अवाप्ति सं० Acc. No. 2774

Telugu

poetry

Patriotic poems.

Swarajya Janda.
23 (Swaraj Flag)
33

# స్వరాజ్య జెండా.

శృంగవరపు

సీతారామాచార్య

ప్రణీతము.

పబ్లిషరు:

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీ సత్యనారాయణబుక్కు-డిపో,

రాజమండ్రి.

శ్రీ సీతారామాంజనేయ ప్రెస్,

వెల 0—2—0

# దస్తావేజుల మతలభీ.

ఇందుఇల్లుక్రియం భూమిక్రియం మనువర్తియిచ్చే పద్ధ
తినిక్రియం, భూమితణాకా, పంచాయితీ తీర్పులు, పిరాయింపు
దస్తావేజులు, జామీనుపత్రములు, డిక్రీటాన్సుపరు, ప్యాకీ
కత్తు మరణశాసన, విల్లుదత్తత దస్తావేజు, దత్తత అధికార
పత్రిక, దానపత్రము, మనోవర్తి, దస్తావేజు, కవుల కడపా
లు కండగుత్తకవులు, అద్దిపీటి, హక్కువిడుదల దస్తావేజు,
గోడహక్కునుగూర్చి సందుహక్కునుగూర్చి మనోవర్తిహ
క్కునుగూర్చిఇల్లుక్రియము, రద్దుదత్తత, రద్దు వివాహవిమో
చన, రెగ్రిమెంట్లును, గూర్చి నవుకరీగూర్చి, సరుకు సప్లయి
నిగూర్చి తాకట్టుపత్రములు, ప్రోనోట్లు, ప్రానోట్లు ట్రాన్స్
ఫరు, సదరు ఆఫ్టర్కులు పారివ్యాపారపు, దస్తావేజులు,-రశీ
దులు, తనకాదస్తావేజులు ఈయన్ని విషయములు వ్రాయు
పద్ధతులు, ఇందు [illegible]దీనవి. వెల 0—12—0

NATIONAL ARCHIVES LIBRARY
No 2774
Date 2:3:72
GOVT. OF INDIA

కొండపల్లి వీరవెంకయ్యా, బుక్సెలర్సు రాజమండ్రి.

141 26

# స్వరాజ్య జండా

## కీర్తన — ఆదితాళము.

ఎత్తండి స్వరాజ్యజండా
జండానెత్తండి ధైర్యమునిండ - నింక
స్వరాజ్యజయమును - సంధింతుమనుచును ॥ఎ॥

1 మూడురంగులజండ - ముద్దులొల్కె
డుజెండా - మనకొనిమనమున్నయుండ
దాని - విడచినమనకేసియుండ
పట్టి - యెండమావులచెంతనుండ
కుక్షినిండునె నద్దానినిండ
గానతిండికిశిలదాచి యుండుటకై
యింక ॥ఎ॥

2. జాతిభేదములెంచి । యైకమిత్యముపోడి
నీతిబాహ్యతబొందకండి । శుష్క
వాదముతోనుండకండి । సంఘ

భేదముల నెంచకండి । గాంధి
యాదర్శముల నెంచి । యేకీభావముగాంచి ॥మె॥

3. మోదము జూపించి । మోసము కల్పించి
భేదించి పాలించు బుద్ధి । యల్ప
భేదము కల్పించు బుద్ధి । పశు
సాధనకై కొన్న బుద్ధి । సాధు
బాధలు కల్పించు బుద్ధి । దీని
సాధింపగా గంధి । సత్యాగ్రహము నూని ॥మె॥

4. ఉప్పుపై పెనుదాడి । యొప్పుగ గావించి
విప్లవ మొనరించినాడు । గాంధి
కప్పముల రికట్టినాడు । ఖద్ద
రొప్పుగ కట్టుమన్నాడు । త్రాగు
డొప్పమి, మానుమన్నాడు । రాట్న
మెప్పుడు త్రిప్పుమన్నాడు । తాను
చెప్పిన చొప్పున । తప్పక మీరంత ॥మె॥

5. నీ లాభమే జూచి । నీ సౌఖ్యమే । యెంచి ।
నీయంత నేతిరుగ బోకు । లోక ।
నిందల పాలుగా బోకు । శీమ
నేత గుడ్డయుంట బోకు । వారి
చేతుల లో డాగ బోకు । యల్ప
జాతుల దయ జూచి । దరికి జేరదీసి ॥మె॥

6. పదమూడార్డర్లను । బలిమిప్రయోగించి
పాలింపయత్నించినారు । పశు
బలముప్రయోగించినారు । లాఠి
పోలీసులను కూర్చినారు । సాధు
వీరులబంధించినారు । వారి
సాధ్యముకాదాయె । శాంతము నెలకొల్ప ॥యె॥

7. నూటనలుబడినాల్గు । సెక్షనొక్కటిబెట్టి
లాఠీలతో గొట్టినారు । వారి
ఘాటియంతయుజూపినారు । బహు
మేటిసిపాయిలైనారు । తమ
మాటేలాఅర్డరని । మరిశిక్ష జేశారు ॥యె॥

8. గాంధీటోపీజూచి । కన్నుమిటకరించి
యంధీభూతములైపోయారు । వహ్వా
బందిగములనుంచినారు । మహా
యంధకారమునబడ్డారు । ధర్మ
మందముగల్పించినారు । ఔర
వందేమాతరమన్న । వారినిగొట్టారు ॥యె॥

.9 రండాగొండిజేసి । లాఠీబస్సులతోడ
జండాలదాడిజేశారు । బహు
దుండగీడులజేర్చినారు । సాధు

మండలిబాధించినారు । గ్రామ
జండాలన్నియుబీకినారు । బహు
మొండితనముబూని । మొరటులైయున్నారు ॥మొ॥
10. లాతెస్సుపోలీసు । లాబ్రైండుసిటిజనుల
లాఠీలతోమోదినారు । కాంగ్రెస్
అన్లాఫుల్‌కమిటీయన్నారు, సాధు
లందారిచఱబెట్టినారు । వారి
సందుగొందులదాచినారు, వహ్వా
బందిగంబులునింపి । బహుబాధపడ్డారు ॥మొ॥
11. చల్లనిమూవాడపల్లి వెంకటేశు
కళ్యాణసమయమ్మునందు । లాఠీ
ఘల్లునమరిబస్సులందు, బహు
కల్లరిపోలీసులందు । మరి
యుల్లరిగావించియుందు । పంచ
ముల్లారరండని - మూర్ఖతజూపిరి ॥మొ॥
12 లాఆర్డరనుచును । లాణేభేణీవేసి
లాఠీలతోతిరిగినారు । వట్టి
బూటకములుబన్నినారు । యుద్ధ
నాటకములుజూపినారు । జనుల
తూటాలతోగాల్చినారు । యెంత
నిరాయుధులబట్టి నెట్టిరి । కొట్టిరి ॥మొ॥

13 కాంగ్రెసుమునకున్న - ఘనమైన దు
ర్గము - కనులను దెరచిచూడండి
దాని కాదని విడనాడకండి - శుష్క-
వాదాలుపనికిరావండి - జాతి
భేదాలనెంచబోకండి - కాంగ్రెస్
వాదులరై మసలుకొండి - గాంధి
యోధుడై మనసెల్ల - నుద్ధరింపగబూని ॥ఎ॥

14 అన్ని జాతులవారి - కన్నిపార్టీవారి
కున్నది కాంగ్రెసుగాదా - వారి
కెన్నికలకు చోటులేదా - వారి
కున్నదర్జాయుండబోదా - వారి
కున్నదితినియుండరాదా - యింక
దుర్ణయబుద్ధితో - తొలిపార్టీలనక ॥ఎ॥

15. కఠినశాసనముల పటిమపరిపాలన
కఠినమని తెలుసుకున్నారు । తమ
కుటిలతకుసిగ్గుపడ్డారు । సంఘ
పటిమగ్రహించుకున్నారు । కాంగ్రెస్
సభ్యతకొప్పుకున్నారు । వారి
విపరీతశాసనలు । వితుడ్రాచేసినారు॥మో॥

16. గాంధియుర్విసుటూరిసు । క్రమముగకల్పించి
సత్యాగ్రహాలవిడచినారు । రాజ
చక్రాముయోచించినారు । దేశ
విక్రమముదెలుసుకున్నారు । యింక

చక్రంపుమీటింగు జేయుంగనున్నారు ॥మె॥

17. కాంగ్రెస్సు భేదింపకడగియిర్విను దొర
కడు ఘోరవధలుగావించె । యాతి
క్రూరస్వభావంబుగాంచె । భగత్
సింగూనునురిదీయ నెంచె । దేశ
మంతక్షమింప ఘోషించె । గాని
దొరతనముదానిశాసించె । సంత
శుకదేవాదులతో నిసీ । చంపివేశారు ॥మె॥

18. గాంధిమహాత్ముని । ఘనశాంతసత్వము
కాంగ్రెస్సునకుఖ్యాతిదెచ్చె । వారి
భావయందరికినినచ్చె । పెర
వేషాలు శాంతింపజొచ్చె । స్వల్ప
దోషాలన్నియుద్రోసిపుచ్చె । గొప్ప
కాంగ్రెస్ సేనానియై కలుషములడగించె ॥మె॥

19. సర్దార్ వల్లభాయి । ప్రసిడెంటుపటేలు
బిరుదుగుప్తాబోసులుండ । సరి
హద్దూగాంధీయొక్కడుండ ॥ గొప్ప
బిరుదుజవహరిలాలుడుండ । మన
దేశబంధుడుసాంబులుండ । డాక్టర్
సుబ్రహ్మణ్యంబాది సద్భక్తులతో గూడి ॥మె॥

20 శీమగుడ్డంగళ్ళజేరిశాంతముతోడ
పికెటింగుసాగించుస్త్రీలు । సహజ
సుకుమారతనువీడుస్త్రీలు । దేహా
యభిమానమునుమానుస్త్రీలు । దీక్ష
పనిబూనివర్తించుస్త్రీలు । మంచి
వినయముఁజూపినస్త్రీలు । బహు
విజ్ఞానమునుగాంచు । వీధికేతెంచిరి ॥మొ॥
21 మాళవ్యాగారొక్కమాటుపారనుక్లాతు
బాయికాటునుజేసినారు - మిల్లు
లన్నిటిబాసగొన్నారు - శీమ
మిల్లుకుసీలుజేశారు - వారి
యుల్లాసములుదీసినారు - తమ
తల్లిభారతముద్ర - దానికిజేర్చారు ॥మొ॥
22 శాంతితోపికెటింగు - సాగించుచున్నట్టి
యింతులగనుగొన్నసిగ్గు - వారి
శాంతస్వభావముకుసిగ్గు - వారి
యాత్మత్యాగమునకుసిగ్గు । వారి
యైకమత్యమునకుసిగ్గు । వారి
యాద్రుస్యముకుసిగ్గై । క్రుగ్గిపోకుండగ ॥మొ॥
23 ప్రియమైనపాలన - క్రమముగకల్పింప
గాంధీయుబ్రహ్మాంబుగాను ఉప్పొసాంద్రిమె

క్షీరాబ్ధిగాను - యుద్ధసాధనసత్యాగ్రహముగాను
వారుజేసేయాందోళనకుగాను - వారిశాంతముగా
సాధింపసరియైన యోధులరైరె ॥మె॥

24. మాతభారతదాస్య । మపనయింపనుబూని
మనవారుకృషిసల్పుచుండ । దాని
వినిచూచిమనమూరకుండ । ధర్మమని
తోచెనేమనసునిండ । లోక
మునతిట్లుమనకురాకుండ । నేడె
ఖద్దరుధారిగ । గానుండుమనుచును ॥మె॥

25. కూడుగుడ్డలుమనకు । కోరినవుండంగ
కూళవస్తువులంటనేల । కరువు
కోరితెచ్చుకొనగనేల । బంధు
వైరమునునకుండనేల । జ్ఞాన
విశ్వాసుబడనాడనేల । యుడి
యాసలతోకొంపదీసికోకుండంగ ॥మె॥

96 ఒకరితో సంబంధ । మొప్పమిమనకేల
మొకుల వేషముదాల్పనేల । వారి
మరబట్ట మనమంటనేల - గొప్ప
కరువుకుచోటివ్వనేల - దుష్ట
తెరగుల చెరియింపనేల - దీని
మరచి మీరందరు - మదినిదగ్రెండక॥ మె॥

# సీతారామరాజు పాట.

(మాకొద్దు తెల్లదొరతనము - అనుమాదిరి)

అల్లూరి సీతారామరాజ - ఈ భరతా ఖండము యొక్క-
దానిసత్వము బాపె ॥అ॥

1 నరసాపురములోన తునిపట్టణంబూన కొలదికాలమునుండి
నావు-భోజన మొంటీపూటా చేసినావు - వే పాకును తినగా
కోరినావు - రాజ కృష్ణా దేవీపేట కేగి కాపురమున్న ॥అ॥

2 శరభాశార్దూలాది జంతుమూకలునిన్ను చూచినంత నెదొల
గిపోవు - కోడెత్రాచులు స్వాగత మొసగిపోవు - దుష్ట
గ్రహములు దరికీచేరగావు - ఆ వాలూకన్నులజాణ లదరీ
బ్రమొక్కాలిడరె ॥అ॥

3 నిండూచందురుబోలు నీ మోముయందంబు మేమూబంగరు
ఛాయూ రాజా -! నీవయూసూ యిరువదైదు రాజా - నీశౌర్యా
మనివార్యంబురాజా - ఆకోయాదొరలాకెల్ల దైవామీవే
రాజా ॥అ॥

4 పత్రిపట్టణంబూన పంచాయితీకోర్టు పెట్టించినావనీ దొరలు!
నిన్నుకొట్టూలో బెట్టీరివారలు । ఆరు వారములె యుంచిరీ
హూణులు । నీపైనా సాక్ష్యము లేక నిలుపూ చేసిరి కేసు ॥అ॥

5 కోర్టూదొరనుచూచి కోరాడూసముద్రిప్పి దోసామెంచకత
ట్టినారా కోడె త్రాచూ నిదురా లేపినారా- గండుసింగము
తో నయ్యాటలౌరా - ఆహా యనుచూ కేగినావు అడవి దొ
రలతోడ ॥అ॥

6 గామూ పల్లూ దొరగామూ గంటందొర సేనాధిపతులైరి రేఢా
మూడమనూర్లా కోయాదళము తోడ -దేవాపిల్లూనమ్ముాలు
పట్టిప్రోడ - ఆరు పోలీసుస్టేషనులు - ఆక్రమించినవాడ॥అ॥

7 పైలూడూ రాముమ్నా వేలాప్రజలూయున్న వైరికోటినిజూ
తునీవు - సూటి గానూ వ్రూచా వేసెదావు ఏ దిక్కు-చూచి
గానరావు-నీవింటిపోటుభచూచి తుంటారన్నారయ్యా॥అ॥

8 ఘోరాటడవిలోని కోయదొరలగూల్ప యోధులగొని తె
చ్చినారు - నీళ్ళుత్రాగి కొండా రరచినారు - శీతజ్వరమూ
లచే సొక్కినారు - ఆ మలబారు సైనికూలు మటుమాయ
మయ్యె రాజా॥ అ॥

9 నిన్ను గాంచినతోడ నెట్టిశతృవైన నభ్యావు నమస్కార
మిడును।నోటిమాటైన లేకుండ జూచును।శ్రీరాముడనీనిన్ను
పూజించును।నీమహిమా లెన్నాతరమ యూది శేషువుకైన॥అ

10 కలదూ భారతఖండమందూ విఖ్యాతిగన్న పురమూ ♦ శే
కూరాకటిరాజా । భాగ్యభోగ్యములకూమిన్న రాజా । కవు
లచేత వన్నెగాంచె రాజా । రాజ కలియుగార్జున కృష్ణ
రామా రచియించె ॥అ॥

---

♦ శేకూరు. ఇది గుంటూరు మండలము లోనిది.